3. [1]జాయా పుత్రోద్యాన [2]గృహ విత్తా ట్టాలక – సకల వస్తు జాలము – [3]ప్రతిష్ఠాను – భూతి విధేయులు – నఖిల సంపదలు = నీ యవని లోపల సమర్పణఁ – జేయఁగా బదుఁ గాని యించుక – [4]తోయమును గొని పోవశక్యము – లేద హా భ్రమ నొంద నేటికి ॥నేమి॥

– విలియం డాసన్

## 176 *One There is above all others*

1. శ్రేష్ఠుఁడెల్లవారిలోను
మా యేసువే
తల్లికంటె ప్రియుడౌను
మా యేసువే
లోకస్నే హమస్థిరంబు
నేఁడు ప్రేమరేపు కక్ష
స్థిరుడైన మిత్రుడౌను
మా యేసువే.

2. నాకు నిత్యజీవమౌను
మా యేసువే
సర్వమందు సర్వమౌను
మా యేసువే
నన్ను మేలుకొల్పి ప్రోచి
శుద్ధిచేసి ప్రేమతోడ
నన్ను తన మందఁజేర్చె
మా యేసువే.

3. ప్రేమమూర్తి సత్యవర్తి
మా యేసువే
ఇహపరభాగ్యమిచ్చు
మా యేసువే
క్రీస్తుకిమ్ము నీదుయాత్మ
నీకు శాంతినిచ్చి కాచి
తుదిఁజేర్చు మోక్షమందు
మా యేసువే.

4. బాధనొందు మేము చేర
మా యేసువా!
మాకు హర్ష మిచ్చినావు
మా యేసువా!
ఇహమందు నడిపించు
అవసానకాలమందు
మోక్షసౌఖ్య మొందనిమ్ము
మా యేసువా!

– జాన్ న్యూటన్
అను : జె. హే.

[1]భార్య. [2]కోటవాకిటి మీఁది యిల్లు. [3]అనుభవమునకు. [4]జలమును



# క్రీస్తు శ్రమలు – మరణము

## 177 క్రీస్తు తన శ్రమలను గూర్చి ప్రవచించుట

రా – ఆనందభైరవి (చాయ: నాకై చీలిన) తా – అట

యేసు శిష్యులకు – నెరుక జేసిన – భవిష్యోక్తులు వినరే = కైసరయన – గర ప్రాంతములను – ఘనుఁడు చేరి తన – గతి మతిఁ దలఁచుచు ॥యేసు॥

1. యెరూషలే మనెడి – పురమునఁ దన కిఁక – కలిగెడు దుఃఖములు = దురితాత్ములు యూ – దులు కడు బాధలు – పరచి తన్ను సిలు – వను చంపుదు రని ॥యేసు॥

2. నీతి బోధకు ల – నేకులు పెద్దలు – ఖ్యాతిగ నర్చకులు = అతఁరిఁదన నప – హాస్యము లాడుచుఁ – బోతరించి యుమి – వేతుర టంచును ॥యేసు॥

3. మనుజ కుమారుఁడు – మరణమై సమా – ధిని వేయంగఁబడున్ = దన రఁగ మూఁడవ – దినమునఁ బునరు – త్థానమొంది ద – ర్శన మిడు మీకని ॥యేసు॥

– పురుషోత్తమ చౌధరి

## 178 ఆయన అప్పగింపఁబడిన రాత్రి

రా – అసావేరి తా – రూపకము

ఆ యంధకారంపు – రేయిలో క్రీస్తు పడు – నాయాసములు దలఁచరే = సాయంతనము శిష్య – [1]సమితితో భోజనముఁ – జేయఁగూర్చున్న ప్రభువు – భక్తుల కనియె ॥నా యంధ॥

1. ఒకఁడు మీలో నన్ను – యూద [2]గణముల చేతు – లకు నప్పగింపఁ దలఁచెన్ – [3]మొక మిచ్చకము గల్గు – మూర్ఖుఁడగు యూదాను – [4]మొనసె వీడనుచుఁ దెలిపి యికఁ మిమ్ముఁగూడియుం – డకయుందునని రొట్టె – విరిచి స్తోత్రంబుజేసి = ప్రకటంబుగా – దీని భక్షించుఁడని పిదప – నొక పాత్ర [5]నాన నిచ్చెన్ – ద్రాక్షారసం ॥బా యంధ॥

[1]సమూహము. [2]సమూహముల. [3]ముఖస్తుతిచేయు. [4]సిద్ధపడెను. [5]త్రాగుటకు.